క్లుప్తంగా

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయువు పట్టు అని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ అన్నారు. స్వీప్ ప్రోగ్రామ్‌లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందితో బుధవారం కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్యంతోపాటు వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందితో సమావేశం నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు ప్రాధాన్యం వివరిస్తూ పాటలు పాడారు. డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పర్యటన


పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి ప్రభుత్వ పాఠశాల, అక్బర్‌నగర్‌లోని ఉర్దూ మీడియం పాఠశాలతో పాటు టీటీఎస్ అంతర్గాం గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులు తదితర అంశాలపై బుధవారం ఎంపీడీవో ఎంఏ.అలీం క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లీకేజీ, మిషన్ భగీరథ నీరందని కాలనీలు, గ్రామాలను సంబంధిత భగీరథ అధికారులతో కలిసి పర్యటించారు. లీకేజీలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గ్రామాల్లో ఓటుహక్కుపై అవగాహన కల్పించి వారితో ప్రమాణం చేయించారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ


పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. మండలంలోని పెద్దబొంకూర్‌లో పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి మరమ్మతు పనులు చేయిస్తున్నారు. కొత్తపల్లిలో నీటిసరఫరా తీరుపై ఇంటింటికీ వెళ్లి ఎంపీవో సుదర్శన్, ఏఈ సతీశ్ ఆరా తీశారు.

కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలి

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్నర్ మీటింగ్‌ను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ, కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరు కానున్నట్లు రాజు తెలిపారు. కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు నుంచి మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు గాండ్ల మోహన్, శేఖర్, రాజయ్య, గడ్డం శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన


అభినందిస్తున్న తహసీల్దార్ బషీరుద్దీన్

జూలపల్లి: పదో తరగతిలో 10జీపీఏ సాధించిన మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్వేత, నిఖిత, బాషిణి, హసినిని తహసీల్దారు బషీరుద్దీన్, ఎంఈవో కవిత, హెచ్‌ఎం సరస్వతి బుధవారం అభినందించారు.

సమావేశం విజయవంతం చేయండి

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో గురువారం ఉదయం 7 గంటలకు గేట్ మీటింగ్ సమావేశాన్ని, సాయంత్రం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో నిర్వహించనున్న కార్నర్ సమావేశాలను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ కోరారు. సమావేశాలకు మంత్రి శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజరు కానున్నారని తెలిపారు.



జ్యోతినగర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు


గోదావరిఖని: సీఐటీయూ ఆధ్వర్యంలో..


రామగుండం: న్యూడెమోక్రసీ ప్రతినిధులు


రామగిరి: ఆర్జీ–3 పరిధి ఓసీపీ–2లో..


పెద్దపల్లిరూరల్: హమాలీ కార్మిక సంఘం వద్ద..


యైటింక్లయిన్‌కాలనీ: ఏఐటీయూసీ కార్యాలయంలో..


మంథని: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు


జ్యోతినగర్: జెండా ఎగురవేస్తున్న చిలుక శంకర్

ఎరుపెక్కిన కార్మిక క్షేత్రాలు

కోల్‌సిటీ/పెద్దపల్లిరూరల్/ధర్మారం/జూలపల్లి/రామగుండం/ఎలిగేడు/పాలకుర్తి/జ్యోతినగర్/యైటింక్లయిన్‌కాలనీ/మంథని/కమాన్‌పూర్/ఓదెల కాల్వశ్రీరాంపూర్: జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం మేడే కార్మిక దినోత్సవాన్ని కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఎర్ర జెండాలతో కార్మిక క్షేత్రం ఎరుపెక్కింది. ప్రపంచ కార్మిక దినోత్సవం ఎర్రటి రంగును తలపింపజేస్తూ కార్మిక లోకం ప్రదర్శనలు చేస్తూ మేడేను ఘనంగా జరుపుకున్నారు. ఊరూరా ఎర్ర జెండాలతో అలంకరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ కార్మికులు నినాదాలు చేస్తూ ర్యాలీలు తీశారు. యూనియన్ కార్యాలయాలు పండుగ వాతావరణంతో సంబరాలు జరుపుకున్నాయి. పలు సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించారు.

వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి, నారాయణరావుపల్లి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి, నీరుకుల్ల గ్రామాల్లో బుధవారం ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ సర్పంచ్‌లు బండారి రమేశ్, రాజిరెడ్డి, విజేందర్, చంద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ జానీ, నాయకులు అన్నయ్యగౌడ్, ప్రకాశ్, సతీశ్, మహేందర్, రాములు, తిరుపతి, సతీశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధిహామీ పని స్థలానికి బుధవారం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలను ఆ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచు తులా మనోహర్ రావు, ఇంద్రకరణ్‌రెడ్డి మండల కేంద్రంలో బుధవారం ఇంటింటా పంపిణీ చేశారు. పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. నాయకులు దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఓదెల: మండలంలోని బీమారిపల్లెలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.


ప్రచారంలో ఎమ్మెల్యే విజయరమణారావు

మూడో డివిజన్‌లో..

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రచారం చేపట్టారు. పార్టీ ఎస్టీసెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్‌పాషా, మహిళా అధ్యక్షురాలు తూమ్ పద్మ, కొలని వెంకటరెడ్డి, లంబు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనుకొండ నరసింహారెడ్డి, ముచ్చకుర్తి రమేశ్, రాజేశం, లింగమూర్తి, కంది ఆంజనేయులు, మహ్మద్, అనిల్ పాల్గొన్నారు.

ఎలిగేడు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మండలంలోని నర్సాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఉపాధిహామీ కూలీల వద్ద, గీత కార్మికుల వద్ద ప్రచారం చేశారు. నాయకులు పల్లెర్ల వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ ఏరియాలో కాలనీ కాంగ్రెస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, మార్క రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రమాదవశాత్తు పశుగ్రాసానికి నిప్పు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కదంబాపూర్ గ్రామ శివారులో పొలాల్లోని పశుగ్రాసానికి నిప్పంటుకుంది. విషయం తెలుసుకున్న బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్ రమేశ్, లియాకాళీ, స్థానిక రైతులు మంటలను ఆర్పగా మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పివేసింది.

పుట్ట మధుపై ఆరోపణలు మానుకోవాలి

కమాన్‌పూర్: జెడ్పీ చైర్మన్ పుట్ట మధుపై అర్థరహిత ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎంపీపీ రాసకొండ లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ మేకల సంపత్, నాయకులు మాజీ సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్, నీలం సరిత, బొమ్మగాని అనిల్, నీలం శ్రీనివాస్, రాసకొండ రవి, పొన్నం రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి పట్నాలు, బోనాలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం హనుమంతునిపేటలోని రేణుకాఎల్లమ్మ తల్లికి బోనాలు, పట్నాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో వచ్చి మొక్కులు సమర్పించారు. ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, నాయకుడు సదయ్య పూజల్లో పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

జూలపల్లి: మండలంలోని కోనరావుపేటలో ఇటీవల ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ఎంపీడీవో పద్మజ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో వెంట ఏపీవో సదానందం, సీసీ జ్యోతి, కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

అర్హులందరూ ఓటు వినియోగించుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: అర్హులందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు స్వప్న అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో బుధవారం ఉపాధిహామీ కూలీలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద ఉన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

రామగిరి: బేగంపేటలో బీఆర్‌ఎస్ నాయకుడుపై దాడి చేసిన వారిని శిక్షించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బేగంపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, అతని సోదరుడు మాజీ సర్పంచ్ భర్త బుర్ర శంకర్ గౌడ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనారు. నాయకులు మ్యాదరబోయిన కుమార్‌యాదవ్, బుర్ర శంకర్, కాపురబోయిన భాస్కర్, మారగోని కుమార్‌స్వామి, గాజుల ప్రసాద్, దామెర శ్రీనివాస్ ఉన్నారు.

దాడుల సంస్కృతికి కాంగ్రెస్ వ్యతిరేకం

రామగిరి: ప్రతిపక్ష నాయకులపై దాడులు చేసే సంస్కృతి బీఆర్‌ఎస్ పార్టీదేనని, దాడుల సంస్కృతికి కాంగ్రెస్ పూర్తి వ్యతిరేకమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీపాదభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు క్రమశిక్షణతో ఉంటారని, ఎలాంటి దాడులు చేయాల్సిన అవసరం పార్టీ నాయకులకు లేదన్నారు. నాయకులు దాసరి శివ, కాటం సత్యం, బుచ్చన్న, రాం నారాయణ, కల్వల శంకర్ పాల్గొన్నారు.

వంశీకి మున్నూరుకాపు మహాసభ మద్దతు

మంథని: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మున్నూరు కాపు సంఘం మహాసభ మద్దతు ఇస్తున్నట్లు మహాసభ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీశ్, మున్నూరుకాపు సంఘం డివిజన్ కోఆర్డినేటర్ ఆకుల కిరణ్ తెలిపారు. బుధవారం మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో మహాసభ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, పట్టణ అధ్యక్షుడు కొట్టె రమేశ్ ఉన్నారు.

కాంగ్రెస్‌కు మాదిగ హక్కుల దండోరా మద్దతు

కమాన్‌పూర్: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణకు మాదిగ హక్కుల దండోర పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వడ్లూరి శ్రీనివాస్, కండె కుమార్, కుక్క రవి, తోకల మల్లేశ్, సాట్ల రాయమల్లు, రామస్వామి, కనుకయ్య, శంకర్ పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ పట్నాలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గీత కార్మికులు

జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో ఎల్లమ్మ పట్నాలు బుధవారం నిర్వహించారు. గీత కార్మికులు బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పట్నాల్లో పాల్గొని మొక్కులు చెల్లించారు. గీత కార్మికులు ఎమ్మెల్యేను సన్మానించారు.

ఆర్థిక చేయూత

గోదావరిఖనిటౌన్: గోదావరిఖనికి చెందిన వేణుగోపాల్ ఇటీవల మృతి చెందాడు. వాక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ కరస్పాండెంట్స్ ఆధ్వర్యంలో బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.50వేల నగదు అందజేశారు. వాక్ అసోసియేషన్ కన్వీనర్, రామచంద్రారెడ్డి, కోఆర్డినేటర్ రాజయ్య, రాజమల్లు, సమ్మారావు, బాపురెడ్డి, రవీందర్ రెడ్డి, అంజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రత్నాకర్, కళాధర్‌రెడ్డి, శంకర్, జ్యోతి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలతో అభివృద్ధి శూన్యం

మంథని: కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, మంథని ప్రాంతానికి ఆ రెండు పార్టీలు చేసింది ఏమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథనిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కాటారం పీఏసీఎస్ చల్లా నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌లో బుధవారం స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా ఓటుహక్కు ప్రాముఖ్యం గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీవో శశికళ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాలు ప్రారంభం

ధర్మారం: మండలంలోని నందిమేడారంలో తెలంగాణ క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని మంగళవారం వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తమ్మడవేని రాజయ్య ప్రారంచారు. సీనియర్ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు కోచ్ మ్యాకల కోమల్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం తెలంగాణ స్పోర్ట్స్ ఆథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని ఎస్సై శ్రీధర్ ప్రారంభించారు.

గర్రెపల్లిలో..

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేయగా హెచ్‌ఎం కవిత ప్రారంభించారు. పీఈటీ ఆసియాబేగం, నేషనల్ వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రినిటి జాబ్‌మేళాలో 224 మందికి ఉద్యోగాలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఐటీ సంస్థల హెచ్‌ఆర్‌లు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం నిర్వహించిన ఆన్‌క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 224మంది ఉద్యోగాలు దక్కించుకున్నారు. ఈ ప్లేస్‌మెంట్‌లో 17 కంపెనీలు పాల్గొన్నాయి. 2021 నుంచి మొదలు ఇప్పటివరకు చదివే విద్యార్థులు ఈ డ్రైవ్‌కు హాజరయ్యారని అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఎంపికైన వారికి మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నియామక పత్రాలను అందించారు. ప్రిన్సిపాల్ గణేశ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆరిఫ్, నటరాజన్, రాజిరెడ్డి, స్వాతి, ప్రభాకర్, రామ్మోహన్, వంశీ చందర్, నరేందర్ ఉన్నారు.

ప్రైవేటీకరణకు ఆజ్యం పోస్తున్న బీజేపీ

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): బీజేపీ సర్కార్ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆరోపించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి స్థానిక లక్ష్మీనగర్‌లో బుధవారం పాదయాత్ర చేశారు. వ్యాపారులను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. యైటింక్లయిన్ కాలనీలో మార్నింగ్‌వాక్ చేసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. పదో తరగతిలో మంచిఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, మహంకాళి స్వామి, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేశ్, శంకర్ నాయక్, సాగంటి శంకర్, జక్కుల దామోదర్‌రావు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీనగర్‌లో వ్యాపారులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, వివేక్

కాంగ్రెస్‌లో చేరిక

ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమక్షంలో 14వ డివిజన్‌కు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుర్గానగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొక్కిరాల శ్రీనివాస్, బొల్లపల్లి రాయమల్లుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి 50మంది కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు కొత్తపల్లి సతీశ్, వేణుగోపాల్‌రావ్, సదానందం, శ్రీనివాస్, కిరణ్, నరేశ్, సతీశ్, కుమార్, రాజయ్య, మల్లేశ్, ఐలయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

సుల్తానాబాద్: కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం మే డే సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్‌తోపాటు రైస్‌మిల్లు అసోసియేషన్ మార్కెట్ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు. రైస్‌మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజయ్య, రైస్‌మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, జిల్లా అధ్యక్షుడు మహేశ్, లారీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు తిరుపతి, సలీం, బ్రహ్మచారి, బాలకృష్ణ, మంజూర్, మునీర్, స్వామి, రమేశ్, తిరుపతి, సంపత్, ఉపేందర్, రవీందర్, అబ్బాస్ తిలక్, చిరంజీవి, ప్రశాంత్, రాము, సారయ్య, సుమన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముత్యంరావు

ఆర్జీ–3లో 93శాతం, ఏపీఏలో 48శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి: ఏప్రిల్‌లో ఆర్జీ–3లో 93శాతం, ఏపీఏలో 48శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్జీ–3, ఏపీఏ జీఎం ఎస్.సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ–3లో నిర్దేశించిన 5.38 లక్షల టన్నులకు గాను 5.03 లక్షల టన్నులు 93శాతం బొగ్గు ఉత్పత్తి, 100శాతం మట్టి తీయడం, 7.44 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఏపీఏ గనిలో 1.68 లక్షల టన్నులకు గాను 0.80 లక్షల టన్నులు 48శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 0.57లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు.


మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

మోసాల కాంగ్రెస్‌ను ఓడిద్దాం


పెద్దపల్లిరూరల్: ప్రచారంలో మనోహర్‌రెడ్డి


యైటింక్లయిన్‌కాలనీ: టీబీజీకేఎస్ నాయకులు

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను ఓడించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం రాంపల్లి, భోజన్నపేట, సబ్బితం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్, తీగల సదయ్య, కుమార్, బయ్య కొమురయ్య, ధర్మపురి ఉన్నారు.

కార్మిక బిడ్డను గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ: ఈ ప్రాంతవాసి కార్మికుల కష్టసుఖాలు తెలిసిన సింగరేణి మాజీ కార్మికుడైన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ కోరారు. బుధవారం కాలనీ షాపింగ్ కాంప్లెక్స్, కార్మిక వాడల్లో తిరుగుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, అనిల్ రెడ్డి, లింగారెడ్డి, కమలాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, తిరుపతి, రామ్‌చరణ్, ఉమహేశ్వర్, రాకేశ్, మహేందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

జూలపల్లి: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని, అమలు చేసిన పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని కుమ్మరికుంటలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తరఫున, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌యాదవ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ సంతోష్‌రావు, మాజీ ఎంపీపీ వెంకటేశం ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇదులాపూర్‌లో బుధవారం ఎంపీపీ నూనేటి సంపత్ ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓట్లు అభ్యర్థించారు. నాయకులు సిలారపు మల్లయ్య, నిదానపురం దేవయ్య, సదయ్య పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నిలవండి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ఎంపీ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నిలవాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూషనపెల్లి రవి కోరారు. బుధవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి ఈశ్వర్‌ను కలిసి మద్దతు తెలిపారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం తపించే ఈశ్వర్‌కే ఓటువేసి గెలిపించాలని కోరారు. నాయకులు రాజు, లింగంపల్లి రాజలింగం, రేగుంట శ్రీనివాస్, తుంగపిండి అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.


ఈశ్వర్‌తో మాదిగ హక్కుల దండోరా నాయకులు

బీజేపీ ఇంటింటి ప్రచారం

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడు, ఐదో డివిజన్లలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బుధవారం మూడో డివిజన్ 50వ బూత్ అధ్యక్షుడు పల్లికొండ శ్రీనివాస్, ఐదో డివిజన్ 41, 99వ బూత్‌ల అధ్యక్షులు జనగామ శ్రీనివాస్, ఎడ్ల ప్రేమ్‌కుమార్, అభయాంజనేయ శక్తి కేంద్రం ఇన్‌చార్జి రామస్వరూపల ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి పోటీ చేస్తున్న గోమాసే శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. చిలుముల స్వరూప, మనోజ్, స్వాతి, ఈదునూరి చిరంజీవి శ్రీకాంత్, తిరుపతి, సత్యనారాయణ దబ్బెట కమలాకర్, గోషిక రమేశ్, శ్రీకాంత్ ఉన్నారు.


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు